నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

1

మంగళవారం | 11 మార్చి 2025 | www.navatelangana.com

మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే దిక్సూచి..

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండలంలోని చిట్కుల్‌లో గల ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సేవలు మరింతగా విస్తరించాలి

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



వైద్య సేవలు మరింతగా విస్తరించాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణం ముట్రాజ్ పల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన డాక్టర్ చరణ్ డెంటల్ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ప్రజలకు అత్యవసరంగా మారిందన్నారు. డెంటల్ స్పెషలిస్టులు మరింతగా వైద్యంలో రాణిస్తున్నారని అన్నారు. మెరుగైన వైద్యాన్ని అందించి ప్రజల మన్నలు పొందాలని సూచించారు. ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కు కావలసిన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డాక్టర్ చరణ్, డాక్టర్ మానస, డాక్టర్ కిషన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, నాయకులు రంగారెడ్డి, నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్‌పై...
కాంగ్రెస్ నేతల ఆశలు



- ఎమ్మెల్సీల్లో చోటు దక్కని వైనం
- నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ తిప్పలు
- పార్టీ కార్యక్రమల్లోనే.. అధికారిక వేదికలకు నో ఎంట్రీ
- ప్రోటోకాల్ పదవుంటే తప్ప చక్రం తిప్పలేని పరిస్థితి
- తెర వెనుక పెత్తనం సరె... జనంలో గర్తింపెట్లా..?
- ఓడిన నియోజకవర్గాల్లో అంతర్గత పోరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్టీ అధికారంలో ఉన్నా చట్టబద్ధమైన పదవుల్లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులకు ప్రోటోకాల్ తిప్పలెదురవుతున్నాయి. ఏదైనా నామినేటెడ్ పదవి ఉంటే తప్ప జనంలో నెట్టుకురావడం కష్టం. పార్టీ కార్యక్రమాల్లో తప్ప అధికారిక వేదికలకు నో ఎంట్రీ. ప్రభుత్వ పనుల్లో పథకాల్లో తెరవెనక చక్రం తిప్పుతున్నా జనంలో గుర్తింపు రావాలంటే ఏదైనా పదవిలో ఉండి తీరాల్సిందే. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నందున ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులన్నీ భర్తీ చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లకు మాత్రమే గుర్తింపు ఉంటుందని పార్టీ వ్యవహారాల ఇంచార్జి నటరాజన్ తేల్చి చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన నేతలంతా ఏదో ఒక నామినేటెడ్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ అధిష్టానం, సీఎం, జిల్లా మంత్రి ఆశిస్సులు ఎవరికుంటాయో ఎవరి ఆశలు నిరాశలవుతాయో మార్చి చివరి నాటికి వేచి చూడాలి. ఇప్పటికే ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ పదవుల్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు చోటు లభించలేదు. కనీసం ఇతర నామినేటెడ్ పదవుల్నైనా దక్కించుకోవాలని పలువురు ఆశవహులు ప్రయత్నిస్తున్నారు.

ఆశావహులు అధికమే

కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు జాతర జోరందుకోబోతుంది. ఇప్పటికే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని ఖరారు చేశారు. అందులో ఉమ్మడి మెదక్ జిల్లాకు చోటు లభించలేదు. ఇక మిగతా రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులైనా దక్కించుకోవాలన్న పట్టుదలతో కొందరు ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయిన పలువురు కాంగ్రెస్ నాయకులకు అధికారిక పదవుల్లేకపోవడంతో నియోజకవర్గాల్లో ఇబ్బందులెదుర్కొంటున్నారు. వీళ్లంతా నామినేటెడ్ పదవుల్ని ఆశిస్తున్నారు. పది నియోజకవర్గాల్లో కేవలం ముగ్గురే కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఏడు చోట్ల ఓడిన నాయకులు నియోజకవర్గ ఇంచార్జీలుగా వ్యవహారిస్తున్నారు. ఇప్పటికే సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఓడిపోయినందున ఆయన సతీమణి నిర్మాలారెడ్డికి రాష్ట్ర స్థాయి చైర్ పర్సన్ పదవి ఇచ్చారు. మిగతా ఆరో చోట్ల ఓడిన నాయకులు కూడా ఏదో ఒక పదవి ఇవ్వాలని ఆశిస్తున్నారు. గజ్వేల్ నుంచి తూకుంట నర్సారెడ్డి ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. రాష్ట్ర స్థాయి పదవి ఏదైనా ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. దుబ్బాకలో చెరుకు శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్‌లో చంద్రశేఖర్, పటాన్‌చెరులో కాట శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్‌లో ఆవుల రాజిరెడ్డి, సిద్దిపేటలో పూజర్ల హరికృష్ణతో పాటు మెదక్ ఎంపీగా ఓడిన నీలం మధు, ఇతర నాయకులు కూడా నామినేటెడ్ పదవుల్ని ఆశిస్తున్నారు. జిల్లా స్థాయిలోనూ ఖాళీగా ఉన్న పదవుల కోసం కూడా ఆయా నియోజకవర్గాల్లో ఆశావహులు అధికంగానే ఉన్నారు.

ఇంచార్జీలకు ప్రోటోకాల్ తిప్పలు

తమ పార్టీ అధికారంలో ఉన్నా తాము మాత్రం ఏ అధికారిక వేదికల్లో ఉండలేకపోతున్నామని పలువురు కాంగ్రెస్ నేతలు మదన పడుతున్నారు. ఇప్పటికే ఏడు నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన పిర్యాదులొచ్చాయి. కలెక్టర్లు సైతం ప్రోటోకాల్ అమలు చేయాలని అధికార యంత్రానికి చెప్పాల్సి వచ్చింది. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కేవలం ఎమ్మెల్యే చేతుల మీదుగానే పంపిణీ చేయాలని సర్కార్ ఆదేశించింది. ఎమ్మెల్యేగా ఓడిపోయిన ఏడు చోట్ల కూడా పార్టీ ఇంచార్జీలుగా ఉన్న కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యక్రమాలకు పరిమితం కావాల్సి వస్తుంది. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి మంత్రులు, సీఎంతో తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. అధికారులతోనూ పనులు చేయించుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారుల సమీక్ష, పంపిణీ, ప్రారంభోత్సవాలు, ఇతర అధికారిక వేదకల్లో మాత్రం దూరంగా ఉండాల్సి వస్తుంది. నియోజకవర్గంలో పట్టు పెంచుకోవాలంటే తెర వెనుక చక్రం తిప్పితే పార్టీ శ్రేణులకే పరిమితం అవుతామని, అన్ని వర్గాల ప్రజల్లో మమేకం కాలేకపోతున్నామని పలువురు ఓడిపోయిన నేతలు పేర్కొంటున్నారు. రాష్ట్ర స్థాయిలో పలు కార్పొరేషన్లు, ఇతర పదవులున్నాయి. జిల్లా స్థాయిలోనూ అనేక పదవులు భర్తీ చేయాలి. వీటిల్లో తమకు అవకాశం కల్పిస్తే ప్రోటోకాల్ ఇబ్బందులుండవని పలువురు ఓడిన కాంగ్రెస్ నేతలు తమ అనుయాయుల వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్సీలో దక్కని చోటు

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. సిట్టింగ్ స్థానం కోల్పోయింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల్లోనూ ఉమ్మడి మెదక్ జిల్లాకు చోటు దక్కలేదు. నర్సారెడ్డి, నీలం మధు, కాట శ్రీనివాస్‌గౌడ్ ఇతర నాయకులు ఎమ్మెల్సీని ఆశించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా కోటాలో ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఎస్సీ కోటాలో అద్దంకి దయాకర్(సూర్యాపేట) ఎస్టీ కోటాలో శంకర్‌నాయక్ (నల్గొండ), మహిళా కోటాలో విజయశాంతికి అవకాశం కల్పించారు.



ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయొద్దు

నవతెలంగాణ-సంగారెడ్డి

కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయొద్దని.. సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, టీఎస్‌యూటీఎఫ్ కేజీబీవీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు కె.విశాలాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లును సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీ యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవు మంజూరు చేయడంలో టైం యాప్ ద్వారా ఉదయం, సాయంత్రం అసెంబ్లీ రికార్డు చేసి అధికారులకు పంపమనడం మానసిక ఒత్తిడికి గురి చేయడమే అవుతుందన్నారు. ఈ ప్రభావం విద్యార్థుల బాగోగులు, బోధన పైన పడే అవకాశం ఉందన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయకుండా ఉండాలన్నారు. ప్రశాంత వాతావ రణంలో ఆహ్లాదకరంగా పిల్లలతో మమేకమై విధులు నిర్వ ర్తించడానికి పరిస్థితులు కల్పించాలని కోరారు. విద్యార్థుల్లో మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. గత డిసెంబర్లో బేసిక్ పే ఇవ్వాలని కోరుతూ 28 రోజులు సమ్మె చేయడం జరిగినట్టు చెప్పారు. అసలే అరకొర జీతాలతో పని చేస్తున్న చిరు ఉద్యోగులు కావడంతో 28 రోజుల జీతం లేక.. తీవ్ర ఇబ్బందులు పడతున్నారన్నారు. కావున వారికి సమ్మె కాలపు జీతాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కేజీబీవీ వింగ్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ రాజేశ్వరి, గీత తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-అక్కన్నపేట



రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మండల కేంద్రంలో బీజేపీ అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రైతు సమస్యలపై విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అన్యాయం జరిగితే నేను ఉన్నానని చెప్పి ఎలక్షన్‌లో గెలిచిన మంత్రి ఎటుపోయారని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు బోనస్ రాలేదని, చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి రైతుబంధు, రైతు రుణమాఫీ కానీ వారు రైతు వేదికల దగ్గరికి అగ్రికల్చర్ ఆఫీసులో చుట్టూ తిరగడానికి తప్ప వారికి న్యాయం జరిగే విధంగా ఈ ప్రభుత్వం ఇంతవరకు చేస్తుందనేది నమ్మకం లేకుండా పోయిందని తెలియజేసారు. ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు రైతులకు ఇచ్చిన హామీలను నీరుగారిచే విధంగా వ్యవహరిస్తున్న తీరును రైతులు గమనిస్తున్నారు. ఇప్పటివరకు మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తమ మక్క పంటలు పండించిన పంటను దళారులను ఆశ్రయించే విధంగా ఈ ప్రభుత్వం తీరు చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్, మడక రవికుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంట పొలాలు ఎండుతున్నాయి..

- ఇదేనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరు
- మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



పంట పొలాలకు నీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇదేనా ప్రజా ప్రభుత్వ పనితీరు అని మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి తపాస్ పల్లి రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో డ్యాం ద్వారా పంట పొలాలకు నిరంతరాయంగా నీళ్లు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అంటే రైతుల పంటలు ఎండబెట్టడమేనా అని ప్రశ్నించారు. రిజర్వాయర్‌ను నింపడంలో కాంగ్రెస్ నాయకులు సరైన సమయంలో స్పందించక పోవడంతో డ్యాం నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయి భూగర్భ జలాలు అడుగంటి రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ పాలనలో రైతులు కష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రిజర్వాయర్ నింపి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి మేరు కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందు చూపు లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం..

- ఎండిన పంటపొలాలను సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ బృందం



నవతెలంగాణ-చేర్యాల

రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ముందుచూ పు లేకపోవడం వల్ల రాష్ట్రంలో సాగునీరుతో చెరువులు, కుంటలు నింపక భూగర్భ జలాలు అడుగంటి పోయి రాష్ట్రంలోని రైతులు అన్నమో రామచంద్ర అని అరిగోస పడుతున్నారని బీఆర్ ఎస్ నాయకులు అన్నారు. చేర్యాలలో నీళ్లు లేక ఎండిన పలువురు రైతులకు చెందిన పంటపొలాలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ బృందం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటపొలాలకు సాగు నీరు అందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతుల తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జర్నలిస్టులో అందుకోసం పనిచేయాలని మెదక్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి యూనియన్ డైరీ క్యాలెండర్ అందజేశారు. జర్నలిస్టుల పక్షాన ఉండి హక్కుల కోసం మాట్లాడాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ మెరుగైన సమాజం కోసం జర్నలిస్టుల సేవలు మరువలేనివని యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా జర్నలిస్టుల రచనలు అవసరమన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో జర్నలిస్టు సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, హెల్త్ కార్డులు అక్రిడేషన్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాల కల్పన

సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

102 మంది పిల్లలకు ఉపకరణాలు పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు విద్యను అభ్యసించేలా అనేక రకాల కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీలో గల భవిత సెంటర్‌లో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష పథకం, అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి అన్ని రకాల సౌకర్యాలు.. ప్రత్యేక విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్య సహాయ ఉపకారణాలు, ప్రత్యేక ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సేవలు సమగ్ర శిక్ష పథకం విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నామన్నారు. మండల వనరుల కేంద్రాల్లో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రతీ వారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లల లాగే చదువుకునేలా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో వివిధ మండలాలకు చెందిన 102 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల 214 సహాయ ఉపకారణాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. వాటిల్లో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్లు, రోలాటర్, టీఎల్ఎం కిట్లు మొదలైనవి ఉన్నాయి.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భవిత కేంద్రాల ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, కనీస స్థాయి సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశం, మండల విద్యాధికారి విద్యాసాగర్, వివిధ మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపకరణాలు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగండి

- వర్ధమాన ఇంజనీర్లకు ఫైటెక్ ఎంబెడెడ్ డైరెక్టర్ ఉద్బోధ
- గీతంలో అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు



వర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ఫైటెక్ ఎంబెడెడ్ సేల్స్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్ ఉద్బోధించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ఐఐవోటీ ధోరణులు, ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న అధ్యాపక వికాస కార్యక్ర మాన్ని (ఎఫ్‌డీపీ) సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆవిష్కరణలను నడిపిం చడంలో ఇంజనీర్ల పరివర్తన పాత్రను నొక్కి చెప్పారు. ఇంజ నీర్లు కేవలం సేవ కోసం ఉద్దేశించబడలేదని, వారు కొత్త అవకాశాలు, ఉద్యోగ సృష్టికర్తలుగా అభివర్ణించారు. భారతదేశంలో సాఫ్ట్‌వేర్ లో ముందున్నప్పటికీ, స్వదేశీ హార్డ్ వేర్ లేదని, అలాగే ఎన్నో బహుళ జాతి కంపెనీలకు భారతీ యులు నేతృత్వం వహిస్తున్నప్పటికీ, మనదైన విశ్వశ్రేణి ఉత్ప త్తులు పెద్దగాలేవని విచారం వెలిబుచ్చారు. ఫైటెక్ ఎంబెడె డ్‌లో లెక్కలేనన్ని వినూత్న ఉత్పత్తుల రూపకల్పన చేయగల మైక్రో ప్రాసెసర్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. కొత్త వాటిని సృష్టించాలని, ఆవిష్కరణలు చేయాలని అభిలషించే వారంతా, తమ దృక్పథాన్ని తక్షణం మార్చుకుని, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని అరుణ్ కుమార్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఫైటెక్ ఎంబెడెడ్, గీతం మధ్య సహకారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ భాగస్వామ్యం గీతం విద్యార్థులకు సాంకేతికత బదిలీ, ఇంటర్న్ షిప్‌లు, ప్రాంగణ నియా మకాలకు మార్గం సుగమం చేస్తుందని అభిలషించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని అంతా సద్వినియోగం చేసుకుని, ఆచరణాత్మక అనుభ వాన్ని గడించాలని పిలుపునిచ్చారు. దీనికోసం ఫైటెక్ తో మంగళవారం అవగాహనా ఒప్పందంపై సంతకం చేయబోతున్నట్టు డాక్టర్ శాస్త్రి ప్రకటించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, తమ విభాగం ప్రగతి, సాధించిన విజయా లను వివరించారు. ఎఫ్‌డీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. సోమవారం అంతా అధ్యాపకులకు శిక్షణ ఉంటుందని, మంగళ-బుధవారాల్లో విద్యార్థులకు వారి నైపుణ్యాలను పెంచుకునేలా శిక్షణ సాగుతుందన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

- నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. ఈ కేసులో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కోర్ట్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ కేవీపీఎస్, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మహనీయుల విగ్రహం వద్ద ప్రణయ్ చిత్రపటానికి సోమవారం పూలవ ాలలు వేసి కొవ్వొత్తులతో నివాళ్లర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్య చేయించిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మిగిలిన ఏడుగురు నిందితుల్లో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతి స్తున్నామన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత, బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయ న్నారు. నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కావాలన్నారు. కుల దురహంకారులను పౌర సమాజం, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిం చాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరిని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు. ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరపున ఉన్న బంధువులు గానీ, కిరాయి హంతకులు గానీ ప్రణయ్ కుటుంబానికి ప్రాణనష్టం తలపెట్టే ప్రమా దం ఉందన్నారు. వారికి ప్రభుత్వం పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో కులాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుఅశోక్ కువ ార్, సామాజిక ఉద్యమ నాయకులు నాగరాజ్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి నాగభూషణం, యువ న్యాయవాదులు బస వరాజ్, సురేష్, సామాజిక ఉద్యమ నాయకులు పోతు రాజు పవన్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యు లు దత్తు, శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాల్రాజ్, నాయకులు సాయిలు, ఉదయ్, నితిన్, శ్రీహరి పాల్గొన్నారు.

సంగమేశ్వర ప్రాజెక్టు కోసం పోరుబాట

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-రాయికోడ్



సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు నిర్మించకపోతే త్వరలోనే పోరుబాట ప్రారంభిస్తామని అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని రాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త సిద్దప్ప నూతన గృహప్రవేశానికి సోమవారం హాజరై.. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2 లక్షల 47 ఎకరాల భూమి సస్యశ్యామలం కావాలనే సదుద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టును చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి నియోజకవర్గ రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉందన్నారు. రైతులకు మేలు కలిగించే ఈ ప్రాజెక్టును త్వరలో ప్రారంభం చేయకుంటే రైతులతో కలిసి పోరుబాట ప్రారంభిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విట్టల్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్, వరం వైస్ చైర్మెన్ తుకారాం, పీఏసీఎస్ ఇందూర్ చైర్మన్ హనుమంతు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానికి కార్మిక వ్యతిరేక బడ్జెట్

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-పటాన్‌చెరు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్మిక వ్యతిరేక బడ్జెట్ అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో 'కేంద్ర ప్రభుత్వ బడ్జెట్-మన కర్తవ్యం' అనే అంశంపై సోమవారం జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పచ్చి కార్మిక వ్యతిరేక బడ్జెట్ అని, పెట్టు బడిదారుల బడ్జెట్ అని ఆరోపించారు. ఈ బడ్జెట్ మేడి పండు లాంటిదన్నారు. ఈ బడ్జెట్ కార్మికులకు, రైతులకు, ప్రజలకు, కూలీలకు, మహిళలకు, సామాజిక తరగతులకు ఎవరికి ఉపయోగపడే బడ్జెట్ కాదని విమర్శించారు. అందులో కార్మికులకు ఏమాత్రం అనుకూలమైంది కాదన్నారు. బడ్జెట్లో కనీస వేతనం గురించి గానీ కార్మికుల సమస్యల గురించి, ఉద్యోగాల గురించి గానీ ఏమాత్రం లేదని ఆరోపించారు. తెలంగాణ నుంచి బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా సాధించిది శూన్యమని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మార్పులు చేయాలని సూచించారు. కేంద్రప్రభుపై బడ్జెట్ పై ప్రతి ఒక్కరూ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే రాజయ్య, ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, శ్రీధర్, బంగార్రాజు, వెంకటేశ్వరరావు, శంకర్, లకాన్, నరసింహులు, గంగాధర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ ప్రమాణస్వీకారోత్సవం



నవతెలంగాణ-గుమ్మడిదల

శైవ క్షేత్రాల్లో బొంతపల్లి వీరన్నగూడెం వీరభద్ర స్వామి ఆలయం రాష్ట్రంలోనే పేరుగాంచింది. కాగా ఈ ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి నూతన చైర్మెన్‌గా మద్ది ప్రతాప్‌రెడ్డితో పాటు ధర్మకర్తల ప్రమాణస్వీకారోత్సవాన్ని ఆలయ కార్యనిర్వాహక అధికారి పి శశిధర్ గుప్త ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, కాట సుధారాణి, నీలం మధులు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో శైవ క్షేత్రాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు. చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి జీవితకాలం గుర్తుండేలా పనిచేస్తామన్నారు. మాజీ చైర్మెన్‌లు కూడా చిరస్థాయిగా నిలిచిపోయే అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు. కాగా ధర్మకర్తలుగా ఉప్పునూతల యాదగిరిగౌడ్ వావిలాల, మద్దెటి వీరస్వామి, గుమ్మడిదల పోతరాజు ఆశ సుధాకర్ కానుకుంట, మండలి శ్రీనివాస్ గౌడ్ దోమడుగు, ఠాకూర్ బజరంగ్ సింగ్ మాదారం, పొన్నబోయిన రాజు వీరన్న గూడెం, పూజారి కృష్ణ ఊట్ల, కోటేశ్వర్ గౌడ్ జిన్నారం, భాజ భాస్కర్ గౌడ్ గుమ్మ డిదల, అశోక్ గౌడ్ బొంతపల్లి, మడుపతి శివ నాగులు ఆలయ పూజారి కట్టెనుక గూడెం, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్‌లు సురభి నాగేందర్ గౌడ్, సద్ది విజయ భాస్కర్ రెడ్డి, భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు మద్ది వీరారెడ్డి, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఎంపీపీ డి రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగూరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీఓకు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-పుల్కల్



మండల పరిధిలోని సింగూరు గ్రామ కార్యదర్శి ఇంటి నిర్మాణాల అనుమతి కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని.. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సదరు గ్రామస్తులు ఎంపీడీఓకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 96 గజాల ఇంటి నిర్మాణానికి రూ.30 వేల నుంచి రూ.45 వేలు ఖర్చు అవుతాయని గ్రామ కార్యదర్శి రంగయ్య అమాయక ప్రజల నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఇంటి పన్ను, ఇతర చిన్న చిన్న పనులకు కూడా వేల రూపాయలు అవుతాయంటూ వసూళ్లు చేస్తున్నారన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. 'నేను గ్రామ కార్యదర్శిని.. నాకంటే ఎక్కువ మీకేం తెలుసు' దబాయిస్తున్నాడని ఆరోపించారు. మరణ ధ్రువపత్రానికి రూ.5వేలు, జనన ధృవపత్రానికి రూ.3వేలు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఆధార్ కార్డ్‌లో పేరు మార్పునకు రూ.3వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మరోపక్క గ్రామంలో పారిశుధ్యం లోపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నా.. ఆ పనులు మాత్రం చేపట్టడం లేదన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తూ.. వసూళ్లకు పాల్పడుతున్న సింగూర్ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాని యెడల గ్రామస్తులమంతా ఏకమై కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎస్పీ రూపేష్‌కు ప్రేమ పూర్వక వీడ్కోలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సంగారెడ్డి నుంచి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విధాయి పరేడ్ నిర్వహించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మెరుగైన సేవలను అందించడంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందన్నారు. అందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీగా తన మొదటి పోస్టింగ్ సంగారెడ్డి జిల్లా అని.. ఈ జిల్లాతో తనకున్న అనుబంధం ఎప్పటికీ మరచిపోలేనన్నారు. అధికారులను, సిబ్బందిని ఎవరినైనా మందలించినా.. అది డ్యూటీలో భాగమేనన్నారు. క్యాంప్ కార్యాలయం సిబ్బంది తనను అమ్మలా చూసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం పుష్ప గుచ్ఛాలతో అలంకరించిన పోలీసు వాహనంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యులను పరేడ్ గ్రౌండ్ నుంచి కార్యాలయ ఆవరణ వరకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, ఎఆర్ డీఎస్పీ నరేందర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 57 దరఖాస్తులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను అందజేశారు. రెవెన్యూ శాఖ 25, సర్వే ల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్‌ఫెడ్ 01, పంచాయతీ అండ్ పిటి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01కు దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కరానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన బలరాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డికి రామచంద్రాపురంలోని ఆయన నివాసంలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బలరాం సోమవారం తన మిత్రులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, యాదగిరి, గోపాల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మనూర్

మండలంలోని ఎల్గొయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యేసయ్య సోమవారం ఆకస్మికంగా మృతి చెందాడు. కాగా అతడి అంత్యక్రియల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. యేసయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసి ధైర్యం చెప్పారు. చంద్రశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు శివాజీరావ్ పటేల్, బలరాం పటేల్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంటారెడ్డి కుటుంబ సభ్యులకు నరోత్తం పరామర్శ



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం అల్లిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పెంటారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం సోమవారం పెంటారెడ్డి ఇంటికి వెళ్లి అతడి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతీ సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప తహసీల్దార్ రాజిరెడ్డి అన్నారు. కాగా సోమవారం జరిగిన ప్రజావాణిలో ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, విద్య, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొంటున్నారని.. కాబట్టి ప్రజలు అధికారులను నేరుగా కలిసి సమస్యను పరిష్కారం చేసుకోవచ్చన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై భరత్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ మండల నూతన ఎస్సైగా భరత్‌కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకు ముందు వీఆర్ వికారాబాద్ ఎస్సైగా విధులు నిర్వహించారు. కాగా మొన్నటి వరకు ఇక్కడ పనిచేసిన కొండాపూర్ ఎస్సై హరిశంకర్ గౌడ్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సత్వరం న్యాయం జరిగేలా పనిచేస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చౌటకూర్

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు. ముఖ్య అతిథులుగా జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ మన్నె కిరణ్ కుమార్, ఆర్ఐ రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కలాలి రామా గౌడ్, గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, వెండికోల్ రాములు,సార గోవర్ధన్, ఈశ్వర్ గౌడ్, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కైసర్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



నవతెలంగాణ-జోగిపేట

సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం మాట్లాడుతూ అణగారిన వర్గాల మహిళలు విద్యావంతులు కావాలని వారి అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయురాలని కొనియాడారు. నేటి తరం మహనీయుల ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, కరుణాకర్, అరే సురేష్ శ్రీధర్ రెడ్డి, దాసరి దుర్గేశ్, పరిపూర్ణం, లక్ష్మణ్, నర్సింహా రెడ్డి, సంజీవయ్య, వెంకటేష్, బాజి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

నేరేడిగుంట పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని నేరేడిగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యారులు ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక డీఎల్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. 20 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్క దగ్గరికి చేరి.. పాఠశాలలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మోహన్ రెడ్డి, నాగరాజు, విబి శ్రీనివాస్, ఈశ్వర్ ప్రసాద్, మాణిక్యమ్మ సాయి బాబా, కిష్టారెడ్డి, వెంకటరమణాచారి, విజయ్ కుమార్‌లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సార వెంకటేశం, నగేష్ గౌడ్, యాదయ్య, శివరాజ్, రమేష్, శ్రీకాంత్, సాయిలు, డి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, శివ, శంకర్, కవిత, రమాదేవి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం చేసింది



నవతెలంగాణ-ఝరాసంగం

అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదని, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల మోసం చేసిందని బీజేపీ సంగారెడ్డి జిల్లా యువజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని పాండు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో స్థానిక కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరిట ఆరు గ్యారెంటీ స్కీంలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలు మాత్రం మరిచిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత కొరవడం వల్ల కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు సాధించడంలో తీవ్రమైన అలసత్వం కనిపిస్తుందన్నారు.సర్పంచ్ల పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్నా స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. వెంటనే సర్పంచ్ ఎలక్షన్లు చేపట్టి గ్రామల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేశం, హరీష్ పాటిల్,గోరఖ్నాథ్, రాజు,రమేష్,సంతు పాల్గొన్నారు.

త్యాగాలకు మారుపేరు రంజాన్..



నవతెలంగాణ-జహీరాబాద్

రంజాన్ అంటేనే త్యాగాలకు ప్రతీతి. సేవాభావానికి, మతసామరస్యానికి చక్కటి నిర్వచనం. ఇలా చెప్పుకుంటే పోతే రంజాన్ మాసం గొప్పతనం భాషకు అందనిది.. భావానికి చిక్కనిది. ఏడాది అంతా తనకోసం, తన స్వార్థంకోసం పని చేసే మనిషిని సేవభావం వైపు మరల్చే పవిత్ర మాసం రంజాన్. నీవు బతుకూ.. నీతోటి వాళ్లను బతకనివ్వు అన్న ఖురాన్‌సారాన్ని ముస్లీం సోదరులు ఊపిరిగా పీల్చుకుంటున్నారు.

గత వారం రోజుల నుంచి అన్ని మసీద్‌లు భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. ఏడేళ్ల పసిబాలుడు మొదలుకుని 80 ఏళ్ల వృద్దుల వరకు రంజాన్ ఉపవాసదీక్షలు చేపడు తున్నారు. సంవత్సరంలోని 11 నెలలు మన కోసం.. ఒకే నెల అల్లాహ్ ఆచరణ కోసం అని సగర్వంగా చెప్పుకుంట ున్నారు. రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపడితే మిగతా ఏడాది అంతా అదే సేవా భావం అలవరుస్తుందని వారి నమ్మకం. అందుకే ఎంత కఠినమైనా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోయిన దీక్షతో ముందుకు సాగుతున్నారు.

సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు..

రోజా అంటే ఉపవాసం అని అందరికీ తెలుసు. ఉపవాసం అంటే పచ్చి మంచినీళ్లు ముట్టకుండా గడపడమే కదా అని మాత్రమే అనుకుంటారు. కానీ రోజా ఒక కడుపు మాడ్చడమే కాదు.. అదోక సందేశం. అదోక ఆచరణ. అదోక కఠోర పరీక్ష. సూర్యుడు ఉదయించకముందే సహర్‌తో ప్రారంభమయ్యేదే రోజా. వేకువ జామునే భోజనం చేసిన తర్వాతా నోట్లో ఒక అన్నం మెతుకు మిగల్చకుండా నీటితో శుభ్ర పరుచుకుంటారు. అనంతరం నియ్యత్ దువా చదివి రోజా ఉంటున్నట్లు భగదవంతునికి సందేశం ఇస్తారు. ఇక అప్పటి నుంచి కఠోర ఉపవాస దీక్ష మొదలవుతుంది. నోటితో పాటు శరీరంలోని ప్రతి అవయవాన్ని కట్టడి చేస్తారు. నడిచే అడుగులు సైతం బురదలో పడకుండా జాగ్రత్తలు పాటిస్తారు. మూత్ర విసర్జన సమయంలో శరీరంపై ఒకచుక్క పడకుండా చూస్తారు. అబద్దాలు చెప్ప డం, సంగీతం వినడం, దుర్భాషలాడడం, ఎదుటివారి మన స్సు నొప్పించడం, టీవీలు, అశ్లీల చిత్రాలు చూడడం రోజా నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అలాగని రోజువారి కార్యక్రమాలను రోజా వంకతో పక్కన పెట్టడం కుడా సరికాదు. తన వృత్తి పనులు నిర్వర్తిస్తునే అల్లాహ్ ఆధీనంలో ఉండాలి. తాము రోజాలో ఉన్నాని ఎదుటి వారికి పని చెప్పడం లాంటివి కుడా చేయకూడదు. తన పని తాను చేస్తునే ఎదుటి వారికి సహయపడుతూ ఉండాలి. ఇలా రోజా ధర్మాలను పాటిస్తే ఆకలి, దప్పిక అనేవి ఉండవని ముస్లీంల నమ్మకం. సుమారు 14 గంటల పాటు ఇలా గడిపిన అనంతరం రోజా వితరణ (ఇఫ్తార్)ను ఖర్జుర పండ్లతో నిర్వహిస్తారు.

ఖర్జూరాల ప్రత్యేకత..

రంజాన్ అనగానే అందరికి గుర్తోచ్చేది నోరూరించే ఖర్జూరాలు. ఇఫ్తార్ వేళ ఖర్జూరాకు ఉన్న ప్రత్యేకత వేరే ఏ ఫలానికి లేదంటే అతిశయోక్తి కాదు. ఇంత ప్రాధాన్యత ఎందుకంటే మహ్మద్ ప్రవక్త ఇస్లాం మత ప్రచారంలో రోజాలో ఉంటూనే ఎడారిలో ప్రయాణం సాగించే వారట. ఈ క్రమంలో ఇఫ్తార్ సమయం అవగానే ఎడారిలో ఎక్కువగా ఉండే ఖర్జూర పళ్లను ఇష్టంగా తినే వారని ముస్లీం మత పెద్దలు చెబుతున్నారు. ఇక అప్పటి నుంచి ఉపవాస దీక్షలు ఖర్జూరతోనే ఇఫ్తార్ కావిస్తున్నారు.

ఖురాన్ పఠనం, నమాజ్..

రంజాన్ మాసంలో అన్ని మసీదులు భక్తులతో కిక్కిరిసి పోతున్నాయి. చాలా మందికి నమాజ్ చేయడానికి స్థలం సరిపోక దినపత్రికలను పరుచుకోని మరీ నమాజ్‌లో పాల్గొంటారు. రోజుకు 5 పూటలా నమాజ్ చేయడం రోజాలో తప్పనిసరి నియమం. దీంతో పాటు ఉదయం ఫజర్‌కీ నమాజ్ కాగానే ఖురాన్ పఠనంలో మునిగిపోతున్నారు. ఉపవాస దీక్షలో రంజాన్ మాసం అయ్యే వరకు ఖురాన్ పూర్తిగా చదవాలని చాలా మంది సంకల్పించు కుంటారు. ఖురాన్ పఠనంతో రోజాకు పూర్తిసార్ధకత లభిస్తుందని వారి విశ్వాసం.

ఫిత్రాతో పేదోళ్లకు చేయుత

రంజాన్ నియమాల్లో అతి ముఖ్యమైనది ఫిత్రా. ఒక వ్యక్తి ఏ అప్పులు చేయకుండా సంతోషంగా ఉంటే ఫిత్రా వర్తిస్తుంది. తన సంపాదనలోని (స్థిర, చర ఆస్తులు) 10 శాతం పేదలకు పంచడమే ఫిత్రా సారం. బంగారు నగలు అధికంగా ఉన్నవారు వాటి విలువలో 10 శాతాన్ని నిరుపేద అమ్మాయిల వివాహ శుహకార్యానికి చేయుతనివ్వాలి. ఇలా ప్రతి వ్యక్తి ఫిత్రా చేస్తే తన ఆస్తులకు ఏ రకమైన భంగం వాటిల్లదని ఖురాన్ సూక్తులు చెబుతున్నాయి. రంజాన్‌లో లభించే ఫిత్రాతో జహీరాబాద్ పట్టణంలోని చాలా మంది నిరుపేదలు పండుగ వేళ కొత్త దుస్తులు ధరిస్తున్నారు. భగవంతుని స్మరణలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేయడం నిజంగా గొప్ప వరమే కదూ.

ఎల్‌ఆర్‌ఎస్‌పై 25 శాతం రాయితీ

- ఈనెల 31 వరకే అవకాశం..
- రాయితీపై ప్రతీ దరఖాస్తుదారుకు సమాచారం ఇవ్వాలి
- అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఆమోదించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. కలెక్టరేట్లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఆర్డీవోలు, ఎంపీడీవోలు ,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, లేఅవుట్ డెవలపర్ లతో ఎల్ఆర్ఎస్ విధానంపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల డబ్బులు చెల్లిస్తే 25శాతం వర్తిస్తుందన్నారు. ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలన జరిపి వార్డుల వారీగా, గ్రామాల వారీగా విభజించాలన్నారు. వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని.. దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఈనెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే వచ్చే రాయితీ వివరించాలన్నారు. జీవో నెంబర్ 131 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు ,లేఔట్ల లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్ఆర్ఎస్ విధానంపై అవగాహన కల్పించి 31లోగా డబ్బులు చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలన్నారు.దరఖాస్తుదారుడు సమర్పించిన అన్ని వివరాలు సరిగా ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తుదారుకు సమాచారం అందించి ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తో ఒక బృందంగా ఏర్పడి పరిశీలన జరపాలన్నారు. మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు పూర్తిగా చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుంద న్నారు. ఈ రాయితీని సద్విని యోగం చేసుకొని ఇలా దర ఖాస్తు దారులందరూ ప్రయోజనం పొందే లా అధికారులు వారికి దరఖాస్తారులకు అవగాహన కార్యక్ర మాలు కల్పిం చాలని, ఫోన్ ద్వారా సమాచారం అందించా లని సూచిం చారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షేత్ర స్థాయి పరి శీలన జరిపి ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారు ఎంత మంది అన్న వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు సూచనలు పాటించి పరిష్కరించాలని సూచించారు. లేఅవుట్ డెవలపర్లు అనుమతులేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి ఎల్ఆర్ఎస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్లు లేఔట్లలో స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలోఅదనపుకలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా రిజిష్టర్ సుబ్బలక్ష్మి, డీపీఓ సాయిబాబా, ఆర్డీ ఓలు, మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్‌లో 26 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హౌసింగ్ డీఈ మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సహకార సంఘం చైర్మెన్ సిద్ది లింగయ్య స్వామి, ఎంపీడీవో తదితరులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డీఈ మాధవరెడ్డి మాట్లాడుతూ.. న్యాల్‌కల్‌లో 386 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. కాగా ఈ ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలనువిడతల వారీగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అందులో భాగంగా సోమవారం 26 మంది లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించినట్టు చెప్పారు.నిర్మా ణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో కార్య దర్శి ధనరాజ్,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, ఎంపీపీ ఉపాధ్య క్షుడు గౌసొద్దీన్, గిరీష్ మహారాజ్, బద్రు స్వామి, శాంత్ కువ ార్ పాటి ల్,శ్రీనివాస్,రవి, రఫీయేద్దీన్, దత్తు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్

- ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా..
- శాంతి భద్రతలను కాపాడుతా : ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. బీహార్ రాష్ట్రం బోజ్పూర్ జిల్లాలోని ఆరా పట్టణానికి చెందిన ఆయన.. 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్. గతంలో భద్రాచలం అదనపు ఎస్పీగా, భద్రాద్రి కొత్తగూడెం ఓయస్‌డీగా భాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా సంగారెడ్డి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డ్యూటి పరంగా లేదా పర్సనల్‌గా ఎలాంటి సమస్య లున్నా నేరుగా తన దృష్టికి తీసుకురాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమ ంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. సివిల్ తగాదాల్లో తల దూర్చకూడదని, చట్టానికి అనుగుణంగా నడుచు కోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. శాంతి భద్రతల రక్షణలో ఎల్లవేళలా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో క్రిమినల్, ఎంఓ నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎఓ ఇ. కళ్యాణి, డీఎస్పీలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలిగించిన జీపీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని పలు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న జీపీ కార్మికుల పేర్లను ఆన్‌లైన్ నుంచి తొలిగించి పనికి రావొద్దని చెప్పిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని.. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ డివిజన్ నాయకులు కిందిదొడ్డి సతీష్ డిమాండ్ చేశారు. కార్మికులతో కలిసి సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. మండలంలోని పలుగ్రామాల్లో జీపీ కార్మికుల పేర్లు తొలగించి పంచాయతీ కార్యదర్శులు తమ ఇష్టరాజ్యంగా వ్యవహ రిస్తున్నారన్నారు. కార్మికులను తమ ఇష్ట ప్రకారం పనిలో నుంచి తీయొద్దని తెలంగాణ ప్రభుత్వం సర్క్యులర్ జారిచేసి నప్పటికీ కొంతమంది కార్యదర్శులు చట్ట వ్యతిరేక విధానా లకు పాల్ప డుతున్నారన్నారు. కార్యదర్శులు తీసివేసిన వారి పేర్లను తిరిగి ఆన్లైన్‌లో నమోదు చేసుకుని పనిలోకి తీసుకోవాల న్నారు. జిల్లా అధికారులు స్పందించి కార్మికులను న్యాయం చేయాలన్నారు. లేనియెడల మండల వ్యాప్తంగా కార్మికుల ను ఏకం చేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలోసీఐటీయూ నాయకులు శివరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలేకు ఘన నివాళ్లు..



నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రమైన మనూర్‌లో సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ రవీందర్ ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చదువును అందించిన సావిత్రిబాయి పూలే





నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళలకు, అట్టడుగు వర్గాలకు చదువును అందించి వారి భవిష్యత్తుకు సావిత్రిబాయి పూలే బాటలు వేసందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. మహనీయురాలు సావిత్రి బాయి పూలే 128వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంగారె డ్డిలోని సంఘం కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడు తూ.. మహనీయురాలు సావిత్రిబాయి పూలే తన జీవితాంతం సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే ఆలోచనకనుగుణంగా స్త్రీల హక్కుల కోసం, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం, విద్య కోసం పోరాడిందని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో దేశంలో మనువాదం, అసమానతలపై సమానత్వ సాధనకు, కుల పీడనకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, సంతోష్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్, మహిళా నాయకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, ఉపాధ్యాయురాలు మహిళా హక్కుల కార్యకర్త అని అన్నారు. భారత దేశంలో మొట్టమొదటి మహిళా టీచర్ అని.. మహిళల విద్య, సాధికారత కోసం పోరాడారున్నారు. భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తు చేశారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతూ ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు జి. శేఖర్, శ్రీనివాస్, సనీత, శిరీష, సోనీ, అక్షిత, బేబీ, మమత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని మల్గి గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మాజీ సర్పంచ్ మారుతి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాలల్లో విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జె.మారుతి, యువ నాయకులు అఖిల్, శాంతు, మహేష్, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

కేరళ పాఠశాలలో ఘనంగా కెండర్‌గార్టెన్ వేడుకలు

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని కేరళ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం కెండర్‌గార్టెన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలతో పాఠశాల సందడి వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులను చూసుకునే తీరును గూర్చి డ్రామా రూపంలో చిన్నారులు చేసిన నటన పలువురిని ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వినయ్‌థామస్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, టీవీ, ఫోన్‌లాంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. తల్లిదండ్రులు కోరిన విధంగా ఉన్నత స్థానంలో చిన్నారులను నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గెస్ట్ బిజుసెల్వారాజ్, అకాడమీ ఇంచార్జీ హన్సీ, ఉపాధ్యాయులు నర్సయ్య, రమ, అనూష, మమత, మాయదేవి, తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 11 మార్చి 2025 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుడు

నవతెలంగాణ-సిద్ధిపేట



కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత రావు, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో తెలంగాణ ఉద్యమకారుడు, సినీ నటుడు గుండు రవితేజ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, రాష్ట్ర కాంగ్రెస్ చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సాకి ఆనంద్, పయ్యాల ఎల్లం, రియాజ్, మున్న తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు నిరసన

నవతెలంగాణ-కౌడిపల్లి



ప్రేమించి మోసం చేశారంటూ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు నిరసన తెలిపిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. సోమవారం మండల పరిధిలోని కుకుట్లపల్లి గ్రామానికి చెందిన జెజ్జరి దివ్య, అదే గ్రామానికి చెందిన గొల్ల అనిల్ గత కొన్ని ఏండ్లుగా ప్రేమించుకున్నారు. ఈ సందర్భంగా దివ్య విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్ని ఏండ్లుగా అనిల్, నేను ప్రేమలో ఉన్నామని, ప్రేమించి ఇప్పుడు తనను పెళ్లి చేసుకోనని తెలపడంతో నాకు న్యాయం జరగాలంటూ అనిల్ ఇంటిముందు తల్లి ఎల్లమ్మ, కూతురు దివ్య నిరసన వ్యక్తం చేస్తున్నాను. గత సంవత్సరం మార్చిలో దివ్యకు కొల్చారం గ్రామానికి చెందిన ఓ యువకునికితో వివాహమైంది. వివాహమైన నుంచి అనిల్ దివ్య ఫోన్‌కు నాకు నువ్వే కావాలంటూ మెసేజ్‌లు చేశాడని దివ్య తెలిపారు. ఈ మెసేజ్లు కొల్చారం గ్రామానికి చెందిన యువకుడితో దివ్యకు విడాకులు అయ్యాయి. గ్రామ పెద్దల సమక్షంలో అనిల్ కుటుంబ సభ్యులు దివ్యని పెళ్లి చేసుకోవాలంటే నాకు రూ.20 లక్షల ఎకరా భూమి కావాలని పెద్దల సమక్షంలో అనిల్ డిమాండ్ చేశారు. దానికి కూడా గ్రామస్తులు ఒప్పుకొని పెళ్లి చేసుకోవాలని తెలిపారు. కొన్ని రోజుల తర్వాత నాకు అమ్మాయి వద్దు అంటూ నేనే రూ. 26 లక్షల దివ్యకు నష్టపరిహారం ఇస్తానని గ్రామ పెద్దల సమక్షంలో అనిల్ కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు. మాకు డబ్బులు వద్దంటూ దివ్య కుటుంబ సభ్యులు తెలిపారు. నాకు అనిల్‌తో వివాహం కావాలని గ్రామ పెద్దలు పోలీసులు తమకు న్యాయం చేయాలని దివ్య కోరారు. అనిల్‌తో వివాహం జరుగకుంటే మా కుటుంబ సభ్యులందరం అనిల్ ఇంటిముందు ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు. నాకు న్యాయం చేయాలని దివ్య కుటుంబ సభ్యులు తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న శ్రీపాల్ రెడ్డి



నవతెలంగాణ -పాపన్నపేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాతను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆయన వెంట పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సంఘం నాయకులు, తదితరులున్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-పాపన్నపేట

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో అటవీ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు.. సంగారెడ్డి జిల్లా తొగర్ పల్లికి చెందిన గొరెల్లి వినోద్ రెడ్డి (33) వంట మనిషి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 7న ఇంట్లో నుంచి బయటకు వెళ్లారు. తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో సోమవారం ఏడుపాయల అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతి చెందింది వినోద్ రెడ్డిగా గుర్తించారు. మృతదేహం తలకు బలమైన గాయం ఉండడంతో అనుమానాస్పద మృతుడి అన్న విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఆర్థిక సాయం

- సమగ్ర శిక్షా ఉద్యోగులు రూ.12, లక్షలు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చేగుంట

సమగ్ర శిక్షాలో విధులు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా మండలంలో సీఆర్‌పీఎస్‌లుగా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ నాయక్, శ్రీనివాస్‌లు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కన్ను మూశారు. ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు, అలాగే వివిధ మండలాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ముందుకు వచ్చి రూ.12, లక్షలు సేకరించిన ఆర్థిక సహాయన్ని రమేష్, శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద సుకన్య సమృద్ధి అకౌంట్‌లో, ఫిక్స్ డిపాజిట్ అకౌంట్‌లో కొంత నగదు, కిరాణం సరుకులు అందించారు. దానికి సంబంధించిన పత్రాలను మానవ వనరుల కేంద్రం వద్ద సోమవారం వారి కుటుంబ సభ్యులకు మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ ఎంఈఓ నీరజ, ఉపాధ్యాయలు కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతు.. వాస్తవానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చెయ్యాలి. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేనందున ఉద్యోగులే తలా ఇన్ని డబ్బులు జమ చేసి ఆర్థిక సహాయం చేశారు. ఇకమీదట ప్రభుత్వమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్స్ జ్యోతి సుదర్శన్ మూర్తి, తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శేషాద్రి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కోశాధికారి బొజ్జ సంపత్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షలు దత్తు, మెదక్ జిల్లా సిఆర్‌పి అధ్యక్షులు గట్టయ్య, ఎంఐఎస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా నాయకులు పులి రమేష్, సంతోష్ రెడ్డి, శంకర్, ప్రతాప్, ప్రవీణ్, బాలగౌడ్, వినోద, మహేష్, నవీన పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

నవతెలంగాణ-మనోహరాబాద్



మండల కేంద్రంలోని శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా సోమవారం వార్షిక ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి స్తున్నారు. ఉదయం నుంచే దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాల బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే. మంగళవారం కొండపోచమ్మ బంగారమ్మ బోనాలు ఒగ్గు కథలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు కోరారు.

రామాయపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మనోహబాద్



రామాయపల్లిలోని పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక్కచోటిక చేరి గత అనుభవాలను పంచుకున్నారు. అనంతరం 2009-2010 ఏడాదిలో 10వ తరగతి చదివిన వారికి బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేయడం మంచి పరిణామం వారి వారి అనుభవాలను ఒకరినొకరు పంచుకొని జీవితంలో ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు

- నిబంధనలకు పాతర
- మట్టి ట్రాక్టర్ల జాతర
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -పాపన్నపేట.

పాపన్నపేట మండల పరిధిలో దౌలపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఒక పెట్రోల్ పంప్ నిర్మాణం కోసం రెండు జెసిబిలతో తవ్వకాలు జరుపుతున్నారు. సుమారు నాలుగు నుండి ఆరు టిప్పర్ల వరకు రాత్రింబవల్లు నడుస్తున్న కనీసం అటువైపు పోలీస్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అదే పేదవారు ఒక ట్రాక్టర్ మట్టి తీస్తే ట్రాక్టర్ సీజ్ చేసే రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏమి చేస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరపాలంటే కచ్చితంగా మైనింగ్ శాఖ తోపాటు రెవెన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. ఇలాంటివి ఏవి లేకుండా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమిని బడ వ్యాపారులు గుల్ల చేస్తున్న సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై పాపన్నపేట తహసిల్దారును వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని వెల్లడించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమరి మల్లేశం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని తృణపాయంగా అర్పించిన మాతృమూర్తి, సామాజిక సంఘసంస్కర్త, రచయిత్రిని అయిన సావిత్రిబాయి పూలే నిమ్న జాతుల కోసం, అడగాలి నా వర్గాల కోసం అందరూ చదువుకుని పైకి ఎదగాలని భావించి, అందుకు తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1948 సంవత్సరంలో మహారాష్ట్రలోని పూణేలో మొట్టమొదటిసారిగా పాఠశాలను ప్రారంభించి, మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పేరు పొందారన్నారు. ఆ రోజుల్లో చదువుకునే అవకాశం లేనప్పటికీ భూస్వాముల, పెత్తందారుల ఆగడాలను ఎదుర్కొని స్త్రీలు కూడా చదువుకోవాలని ఆకాంక్షించి, వారి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ ఎదగాలని ఆమె ఆశించారన్నారు. కుల వ్యవస్థకు, పితృసామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల మహిళల హక్కుల కోసం ఆమె ఎంతగానో పోరాటం చేసిన తొలి తరం మహిళ సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కోసం పోరాడరన్నారు. నేటికి మహిళలు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారన్నారు, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వారికి కల్పించడం లేదన్నారు. మహిళలకు చాలా పరిశ్రమలలో నేటికీ సమాన పనికి సమాన వేతనం అందడం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలలోనైనా వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరంకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, నాయకులు సత్యం, శ్యాంసన్, రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు విడుదల

నవతెలంగాణ-పావన్నపేట



మెదక్ నియోజక వర్గం రామాయంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని, ఇందుకు రూ.200 కోట్లు మంజూరి ఆయినట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. సోమవారం పాపన్నపేట మండలం ముద్దాపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యం ప్రాధాన్య అంశాలుగా తాను అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానన్నారు. అంతర్జాతీయ స్థాయి విలువలతో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కూల్లో సుమారు 2560 మంది విద్యార్థులు చదువుతారని తెలిపారు. పాపన్నవేలు మండలంలో అంతర్జాతీయ స్థాయిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ముద్దాపూర్ గ్రామ శివారులో రెండు బ్రిడ్జిలు, ఆలయం వరకు సిసి రోడ్డు బోరు మంజూరి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట చిన్నశంకరంపేట నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ గౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయం

- హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్

నవతెలంగాణ-శివ్వంపేట



అతి చిన్న వయసులో ఉమ్మడి శివ్వంపేట సర్పంచ్‌గా గెలిచి తన హయాంలో పేద ప్రజలకోసం స్వర్గీయ జిన్నారం పెద్దగోని ప్రసాద్ గౌడ్ చేసిన సేవలు ఎప్పటికి చిరస్మరణీయమని ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం దివంగత ప్రసాద్ గౌడ్ 20 వ వర్ధంతి సందర్భంగా స్వగ్రామం గూడూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గూడూరు అంగన్వాడీ చిన్నారులకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శివకుమార్ గౌడ్ చేతులమీదుగా పండ్లు, బిస్కెట్స్, చాక్లేట్లు, పాంబండ పాఠశాల విద్యార్థులకు రైతు సంఘం నాయకులు మైసయ్య యాదవ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు వామన శర్మ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్స్ అందజేశారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు కూడ గ్రామస్తులు, నిరుపేదలకు అవసరమైన పనులు చేసి పెట్టడం కోసమే శ్రమించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, భీమన పల్లి మురళీ, వంజరి కొండల్, సత్యనారాయణ గౌడ్, కములయ్యగారి అర్జున్, ముత్యాలు, బల్కం పేట భాస్కర్, వజ్జ హన్మంత్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- జిల్లాలో నూతన డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ అజయ్ కుమార్
- విద్యారంగా సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం

నవతెలంగాణ-మెదక్ టౌన్



రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు. విద్యారంగా సమస్యల పరిష్కారానికై ఆయన ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం సమస్యలతో సతమతమవుతున్నది. ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచామని ప్రకటించినా అవి అమలు కావడం లేదు గత సంవత్సరం కాలం నుంచి హాస్టల్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయి. గత ఆరు ఏండ్లు నుంచి వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ విడుదల చేయలేదని, అద్దె భవనంలో నిర్వహిస్తున్నటువంటి ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా కేటాయించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. హాస్టల్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సరైనా బస్సు సౌకర్యం లేక మారుమూల ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులు పడుతూ రోజు వస్తూవెళ్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మెనూ సక్రమంగా అందేవిధంగా అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో కొత్త మెనూ సక్రమంగా అందే విధంగా విద్యార్థులకు డైట్ బిల్స్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిఖిల్, విష్ణు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-మెదక్ టౌన్



వచ్చే స్థానిక ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ లక్ష సంతకాల సేకరణ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షురాలు యశోద మాట్లాడుతూ.. వచ్చే స్థానిక ఎన్నికలలో గ్రామపంచాయతీ మున్సిపాలిటీ, మండల పరిషత్ జిల్లా ప్రజా పరిషత్తులలో వికలాంగులకు నామినేట్ చేయాలని, ఆ విధంగా ప్రభుత్వాలు చొరవచూపి ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 43 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్, 540 మండల పరిషత్తు, 32 జిల్లా పరిషత్తులు ఉన్నాయన్నారు. వీటిలో ఎక్కడ కూడా ఇప్పటివరకు వికలాంగులను నామినేట్ చేయడం లేదన్నారు. ఇప్పటికే రాజస్థాన్, ఛతీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాలు ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసి, చట్టాలు చేసి అమలు చేస్తున్నాయన్నారు. ఇలా భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి వస్తే 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, 2019 మున్సిపల్ చట్టం సవరణలు చేసి, అమలు చేస్తామన్నారు. వికలాంగులకు నామినేట్ చేయాలని, ఇద్దరూ వికలాంగులను నామినేట్ చేసి, ప్రత్యేక చట్టం తేస్తామన్నారన్నారు. దీంతో వికలాంగులు రాజాధికారంలో వాటా పొందుతారన్నారు. ఆవిధంగా వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా చట్టం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ హక్కుల వేదిక సంఘం నాయకురాలు కవిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలి

- మండల ప్రజలు

నవతెలంగాణ-నిజాంపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో రెసిడెన్షియల్ స్కూలను కట్టిస్తున్నామని చెప్తున్నది. మండలాల పునర్విభజనలో భాగంగా నిజాంపేట మండల ఏర్పడి దాదాపు 9 సంవత్సరాల అవుతున్నప్పటికీ నేటికీ ఎలాంటి రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాలేదని మండల ప్రజలు వాపోతున్నారు. గతంలోనే మండలానికి కస్తూర్బా హాస్టల్ మంజూరి అయిందని కానీ కట్టించలేకపోయారన్నారు. గురుకుల పాఠశాల గాని, కస్తూర్బా హాస్టల్ గాని, మోడల్ స్కూల్ గాని, ఎలాంటి ప్రభుత్వ గురుకులాలు లేక విద్యార్థులు విద్యలో వెనుకంజలో ఉన్నారని, విద్యాపరంగా మండలం చాలా ఎనకబడ్డదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి వెంటనే మండలానికి గురుకుల పాఠశాలలు మంజూరు చేసి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

స్నేహితుని కుటుంబానికి మిత్రుల సహకారం



నవతెలంగాణ-శివ్వంపేట

తమతో కలిసి పాఠశాలలో చదువుకున్న మిత్రుడు ఆకస్మికంగా మరణించి విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న పిల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 టెన్త్ బ్యాచ్‌కు చెందిన రాములు చిన్ననాటి మిత్రులు తలకొంత జమచేసి సోమవారం రూ.22 వేల 5 వందల ఆర్థిక సాయాన్ని అందించి స్నేహితుని కుటుంబానికి ఆర్థికంగా కొంత ఆసరాగా నిలిచారు.ఈ సందర్భంగా మిత్రుడు నెల్లూరు మాట్లాడుతూ ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటామన్నారు. మిత్రుని కుటుంబానికి ఆసరాగా నిలిచిన రాములు స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ బ్యాచ్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని లింగోజీగూడ తండాలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారంగా రూ.1 లక్ష 11 వేల విరాళాన్ని అందజేస్తున్నట్లు లింగోజీగూడ మాజీ సర్పంచ్ మేఘవత్ రవి అన్నారు. సోమవారం తాండ నాయకుల సమక్షంలో ఆలయ నిర్మాణానికి అడిగిన వెంటనే కాదనకుండా విరాళం ప్రకటించగా తండా గ్రామ పెద్దలు, యువకులు దాత, మాజీ సర్పంచ్ మేఘవత్ రవి నాయక్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు మాలోత్ లాలు నాయక్, మేఘవత్ దాసు, బాబు, హెూబ్య, మాలోత్ గోపాల్ నాయక్, రాజు నాయక్, నేనావత్ హిట్య నాయక్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఔదారత్వం..



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాదయ్య పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. పాఠశాలలో 120 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా వారందరికీ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, కంపాక్స్ తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం, ప్రవీణ్ రమేష్, మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి, నర్సింలు, రియాజ్, కృష్ణ కాంత్, రవికాంత్, సుభాష్ విశ్వనాథ్, పద్మ ఇందిరా, రజిత తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపి వేసేంతవరకు ఉద్యమం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్
- ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా
- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్‌ను నిలిపివేసెంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తాలు అన్నారు. నర్సాపూర్ పట్టణంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ ఆధ్వర్యంలో పదవ వార్డుకు చెందిన కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు వారు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పచ్చని అడవిలో, పల్లెల్లో విషపూరిత కాలుష్యాన్ని వెదజల్లే ఈ డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో నిర్మించవద్దని డిమాండ్ చేశారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల నీటి కాలుష్యం, వాయు కాలుష్యం అవుతుందని దీంతో ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక రూపాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకించేందుకు ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. దీక్షలో కూర్చున్న వారు. బీజేపీ నర్సాపూర్ కన్వీనర్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, జ్ఞానేశ్వర్ ,మహమ్మద్, జగదీష్, సుబ్బులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
4
సిద్దిపేట
మంగళవారం | 11 మార్చి 2025 | www.navatelangana.com

కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామాల రైతులు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలో పలు గ్రామాలకు సాగునీరు అందించేలా మల్లన్నసాగర్ కాలువల నిర్మాణం పూర్తి చేయాలని అలాగే డీ-ఫోర్ కెనాల్ ద్వారా కాలువను పూర్తి చేసి నీటిని అందివ్వాలని మండలంలోని పలు గ్రామాల రైతులు నాయకులు సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు డిఫోర్ కెనాల్ ద్వారా సాగునీరు అందివ్వాలని మండలంలోని మర్పడగ, అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా గ్రామాలకు సాగునీరు అందించేలా కాలువల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుపు భూమిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బడికోల్ నరసింహులు, తాళ్లపల్లి లింగం గౌడ్, తదితర గ్రామాల రైతులు ఉన్నారు.

కిసాన్ మేళా.. అగ్రికల్చరల్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ ఆధ్వర్యంలో మర్కుక్, జగదేవపూర్, కుకునూర్ పల్లి, మండలంలోని ఆయా గ్రామాల రైతులకు కిసాన్ మేళాలో అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కల్పించారు. రైతులు వీక్షించడానికి రాశి, కోరమాండల్, బీఏస్ ఏఫ్, న్యూజీవీడ్ కంపనీలు పర్టిలైజర్ ,పెపిసైట్, విత్తనాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ నల్కర్, జిల్లా వ్యవసాయ అధికారి రాధికలు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో కొత్త పురోగతులను అన్వేషించడానికి కలిసి వస్తారని, కిసాన్ ఉత్పత్తులు సేవలను ప్రదర్శించడానికి మీకు అత్యంత శక్తివంతమైన ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ములుగు డివిజన్ సంచాలకులు అనిల్ కుమార్ , ఏరువాక శాస్త్రవేత్తలు తోర్నాల పల్లవి, విజయ్, కెవికె రవికుమార్, ప్రతాప్ రెడ్డి, తదితరులున్నారు .

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ములుగు

మండల కేంద్రమైన ములుగులో తొత్తూరి శివయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రిమృతి చెందాడు. విషయం తెలుసు కున్న ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి సోమవారం ఉద యం మృతుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ గౌడ్, కమ్మరి నరేష్, తదితరులున్నారు.

కరాటేతో స్వీయ రక్షణ



నవతెలంగాణ-దుబ్బాక

నేటి సమాజంలో బాలికలు, మహిళలు తమకు తాముగా స్వీయ రక్షణ పొందేందుకు కరాటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. సోమవారం దుబ్బాకలోని సిద్దార్థ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన 'కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్'లో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా.. దుబ్బాకకు చెందిన19 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారని వారికి బెల్టులతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగిందన్నారు.

టెన్త్ విద్యార్థులకు పూర్వ విద్యార్థి సహకారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి, ప్రస్తుత దుబ్బాక విద్యుత్తు ఏఈ చెప్యాల కనకరాజు, ప్రస్తుతం ఇదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.40 వేల విలువైన స్టడీ మెటీరియల్, డిక్షనరీలను సోమవారం దుబ్బాక ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం జోగు ప్రభుదాస్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత స్థాయిల్లో ఉన్న ఉద్యోగులు, వ్యాపారస్తులు, పూర్వపు విద్యార్థులు తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు చేయూతను అందించాలని కోరారు. వారి వెంట మాజీ సర్పంచ్ బాలకిషన్ గౌడ్,రిటైర్డ్ టీచర్ ఏవీ బాలేశం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుండబోయిన స్వప్న,ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగరంగ వైభవంగా ప్రసన్న వీరభద్ర స్వామి రథోత్సవం



నవతెలంగాణ-రాయపోల్

ప్రసన్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా రాయపోల్ మండలంలోని వడ్డే పల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. అలాగే రెండో రోజు సోమ వారం ఉదయం అగ్ని గుండం, శ్రీ స్వామివారి రథోత్సవం గెలుపు, రుత్విక్ సన్మానం, అనంతరం అన్నదాన కార్యక్రమము , సాయంత్రము దోపుసేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో డప్పు చప్పుళ్ళ మధ్యన స్వామివారిని ఊరేగించారు. దీంతో వడ్డేపల్లిలో రెండు రోజులుగా జరుగుతున్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మంచినీరు చలువ పందిరి అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డే పల్లి గ్రామ ఆలయ కమిటీ చైర్మెన్, సభ్యులు తెలిపారు.

ఘనంగా న్యాయవాది జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో ప్రముఖ న్యాయవాది టీవైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసి యేషన్ అధ్యక్షులు తలకొక్కుల రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయా లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. పలు చోట్ల కేక్ కటింగ్‌లు చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గజ్వేల్‌లో పలు యూత్ సంఘాల అధ్యక్షులు విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి టీవైఆర్ లైబ్రరీ విద్యార్థి విద్యార్థినిలు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ శివసాగర్ చిలాసారం ప్రవీణ్, సాదక్ పాషా, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మండలంలో మహిళా దారుణ హత్య



(ఫైల్)

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అన్నీ తెలిసిన వ్యక్తి ఆ మహిళను పార కొట్టి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన గజ్వేల్ మండలం రిమ్మనగూడలో సోమవారం చోటుచేసుకుంది. గజ్వేల్ సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. రిమ్మనగూడలో మూసి ఉన్న పెట్రోల్ బంక్ లో సాదత్ ఉల్ అనే వ్యక్తి గత ఏడాదికాలంగా వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య అస్రా (45) గత నాలుగేళ్ల హైదరాబాదులో ఒక లాయర్ వద్ద పని చేసింది. ఈ సమయంలో మధ్యప్రదేశ్ కు చెందిన అస్లాం అనే బట్టల వ్యాపారితో పరిచయమై పెళ్లి చేసుకుని మధ్యప్రదేశ్ వెళ్లారు. విషయం తెలుసుకున్న భర్త సాదత్ ఉల్, అతని కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్లోని ఇండోర్ నివాసం ఉంటున్న అస్లాం, అస్రాలను కలిసి విషయం తెలుసుకుని ఇరు కుటుంబాలు అన్యోన్యంగానే బంధుత్వాన్ని కొనసాగిస్తున్నారు. గత రెండేళ్ల క్రితం అస్రా తనను రెండో భర్త అస్లాం వేధింపులకు గురి చేస్తున్నాడని ఫోన్ ద్వారా మొదటి భర్త సాదత్ ఉల్, తన పిల్లలకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇందూర్ పోలీస్ స్టేషన్లో అస్లంపై కేసు నమోదు చేశారు. కొద్ది రోజులకు అస్రా హైదరాబాద్కు వచ్చేసింది. గత రెండు రోజుల క్రితం అస్లాం హైదరాబాద్ లోని అస్రా వద్దకు వచ్చాడు. తనతో రావాలని అస్లం అస్రాను బతిమిలాడాడు. దీంతో అస్రా అస్లాము తీసుకొని రిమ్మనగూడ పెట్రోల్ బంక్‌లో ఉంటున్న మొదటి భర్త సాదత్ ఉల్ దగ్గరకు ఆదివారం వచ్చింది. అయితే ఆదివారం రాత్రి రిమ్మనగూడలోని వీరి నివాసానికి వచ్చిన దుండగుడు అష్లం రాత్రి వేళ వీరితోనే బస చేసాడు. తెల్లవారుజామున 6 గంటల సమయంలో అస్రాను పారతో హత్య చేసి, అడ్డుకోబోయిన భర్తను గాయపరిచి పరారైనట్లుగా తెలిపాడు. తీవ్రంగా గాయాల పాలైన అస్రా అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీస్ సిఐ సైదా తన సిబ్బందితో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం వివరాలు సేకరించి, నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

రామకోటి సంస్థ ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల దీక్ష



నవతెలంగాణ-గజ్వేల్

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం పార్థివేశ్వర స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులందరు 3గంటల పాటు రామనామ స్మరణ చేసి భక్తితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి అక్కడే సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు.

సిద్దిపేట బల్దియా బడ్జెట్ రూ.75.19 కోట్లు

- బడ్జెట్ ప్రవేశ పెట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపాలిటీ 2025-26 సంవత్సరానికి సంబందించిన వార్షిక బడ్జెట్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా, పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సోమవారం బడ్జెట్ సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరీమా అగర్వాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పుర పాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మెన్ జంగిటి కనక రాజు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పులా మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మొత్తం అంచనా వేసిన ఆదాయం 2025-26 సంవత్సరానికి గాను రూ.75 కోట్ల 19 లక్షల 08 వేలు కాగా, 2025 -26 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు వ్యయం రూ.75 కోట్ల 14 లక్షల 06 వేలుగా కేటాయించగా, మిగులు బడ్జెట్ రూ.5 లక్షల 02 వేలుగా ఉంటుందన్నారు. మొత్తం వ్యయములో 1/3 వంతు వెనుకబడిన మురికివాడల, విలీన గ్రామాల మౌళిక వసతుల అభివృద్ధికి రూ.93 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మొత్తము బడ్జెట్ లో 10 శాతం (4.41 కోట్లు) హరిత బడ్జెట్‌కు కేటాయించామని తెలిపారు. వార్షిక బడ్జెట్ కు ఏకగ్రీవంగ ఆమోదం తెలిపిన పాలక వర్గం సభ్యులకు అభినందనలు తెలిపారు. గరీమా అగర్వాల్ మాట్లాడుతూ.. సిద్దిపేట మున్సిపాలిటీ ఇంతమంచి వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిందకు సిద్దిపేట మున్సిపల్ పాలకవర్గం సభ్యులను, అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. సిద్దిపేట మున్సిపాలిటీలో ప్రారంభించిన ఋతుప్రేమ, స్టీల్ బ్యాంక్ నిర్వహణ దేశ స్థాయిలో మంచి గుర్తింపును సాదించాయని అన్నారు. పన్నులు వసూలు చేయడంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిద్దిపేట పట్టణం అభివృద్ధిలో అన్ని రంగాలలో ఎప్పుడు అగ్రస్థానంలోనే ఉండాలని సూచించారు. కుక్కల బెడద పట్టణంలో ఎక్కువైందని పట్టణ కౌన్సిలర్లు అడగగా, వెంటనే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, కుక్కలను పట్టుటపై మున్సిపల్ కమిషనర్‌ని అడిగి తెలుసుకున్నా రు. ఎల్ఆర్ఎస్ పై కౌన్సిలర్లకు ఉన్నటువంటి సందేహాలను అడిషనల్ కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. అక్కడక్కడా ప్లాస్టిక్ వాడకాన్ని వినియోగిస్తున్నారని దానిని పూర్తిగా నిషేదించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025-2026 లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మాట్లాడుతూ.. సిద్దిపేట మున్సిపాలిటీ అభివృద్ధిలో తాను ఒక భాగస్వామి కావడం ఆనందంగా ఉందని అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకరావడంలో తాను ఎప్పుడు ముందుటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ డీఈ ప్రేరణ పాండా, ఏ.ఈ లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బావానందపూర్‌కు అందని తాగునీరు

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి గ్రామస్థులు మొర



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని బావానందపూర్ గ్రామంలో తాగు నీరు గత నెల రోజులుగా అందడం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి మొర పెట్టుకున్నారు. సోమవారం ఆయన సీసీ రోడ్డు ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా గ్రామస్థులు తమ గోడును వెలిబుచ్చారు. ఎండాకాలం మొదట్లోనే గిట్లుంటే నడి ఎండ కాలంలో నీళ్ళు లేక సచ్చిపోయేటట్లు ఉన్నామ్ సార్ అని తమ బాధను చెప్పుకొన్నారు. గ్రామంలో గంగాపుత్ర కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక కర్రల సహాయంతో 100 మీటర్లకు పొడువున ఇండ్లకు సర్వీసు వైర్లను తీసుకుపోయే దుస్థితి నెలకొన్నదని, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను సంబంధిత అధికారుల ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ తాగు నీరు ,విద్యుత్ సమస్యలు సత్వరమే గ్రామాన్ని సందర్శించి పరిష్కారించాలని నర్సారెడ్డి అధికారులకు ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సమన్వయంతో పనిచేస్తూ తాగు నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ ,బావానందపూర్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు చింతకాయల కృష్ణతో తదితరులున్నారు.

ఈవో నిర్లక్ష్యం వల్లే సమస్యలు

- వసూళ్లకు పాల్పడ్డ వ్యక్తిని తొలగించాలి
- నెలలు గడుస్తున్నా లీకేజీ సమస్య పట్టింపేది
- గ్రామ యువత ఆధ్వర్యంలో వినతి పత్రం

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవో నిర్లక్ష్యం వల్లనే ఆలయం వద్ద సమస్యలు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఏర్పుల మహేష్, సనాధి కరుణాకర్‌లు, ఆరోపించారు. సోమవారం మల్లన్న ఆలయం వద్ద తలెత్తిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామ యువత ఆధ్వర్యంలో ఆలయ ఈవో రామాంజనేయులుకు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయ సమీపంలోని స్వామివారి కోడెల మండపం వద్ద రెండు నెలల క్రితం డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ పగిలి భక్తులు ఇబ్బంది పడుతున్నారని, ఆ మురుగు నీటి ప్రవాహం లో వెళ్తూ మల్లన్న దర్శనాలు చేసుకుంటున్నా ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఆలయం వద్ద తలెత్తిన సమస్యలు పరిష్కరించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం ఆలయంలో ఓ తాత్కాలిక ఉద్యోగి భక్తులను తన బంధువులని చెప్తూ వివిఐపి దర్శనం ద్వారా పంపుతూ డబ్బులు వసూలు చేసి దొరికిపోయిన వ్యక్తిని ఈవో అతని తొలగించకుండా తప్పించాలనే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని, అవినీతికి పాల్పడ్డ తాత్కాలిక ఉద్యోగిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీలను, భక్తులను ఏకం చేసి ఆలయం వద్ద ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యం నర్సింలు, ఉప్పల వంశీ, దొడ్ల ప్రవీణ్, గజ్జె వెంకటేష్, మ్యాకల నిఖిల్, పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.



కిరాయి పెంచాలి.. టెండర్లు వద్దు

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్


నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పాత మున్సిపాలిటీ ఆఫీస్‌కు ఎదురుగా ఉన్న మున్సిపాల్ సంబంధించిన గదులకు కిరాయి పెంచాలి తప్ప టెండర్లు వేయొద్దని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు . సోమవారం బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల మున్సిపల్ సంబంధించిన షాటర్లకు టెండర్లు నిర్వహిస్తామని ఇటీవల కమిషనర్ నోటీసులు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. గత 20 ఏండ్లుగా ఆదాయం లేకున్నా రూంల కిరాయిలు కట్టుకుంటూ పేదలు బతుకుతున్నారన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం పెట్టడం తో టెండర్ వేయడం సరైంది కాదన్నారు. ఉన్నఫలంగా ఖాళీ చేయమంటే పేదవాళ్లను నడి బజార్లో వేసినట్టు అవుతుందని అన్నారు. జీవనోపాధి కోల్పోయి కుటుంబాలు నష్ట పోతాయన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పునర్ ఆలోచన చేసుకుని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు జిల్లా ప్రధాన కార్య దర్శి ఎలగందుల శంకర్, జిల్లా మాజీ అధ్యక్షులు దేగల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపుల రాజు, హుస్నా బాద్ మండల అధ్యక్షులు దుంద్ర రాంబాబు, గద్ద మహేం దర్ పాల్గొన్నారు.



బీసీ డిక్లరేషన్‌తో మభ్యపెడుతున్న సర్కార్

- హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-గజ్వేల్

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తో కాంగ్రెస్ మభ్యపెడుతుండగా, ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని హైకోర్టు న్యాయవాది, ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత నేతృత్వం లోనే వెనుకబడిన వర్గాలకు సముచిత న్యాయం దక్కుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర జనాభాలో 26 లక్షల ముదిరాజ్ కులస్తులు ఉండగా, వారికి అన్ని రంగాల్లో అన్యా యమే జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా చిరకాల వాంఛ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుండి బిసి ఏ మార్పుకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ముదిరాజులకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై హక్కులు కల్పిస్తూ చర్యలు తీసుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు. సోమవారం విద్యా ర్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా మారి వారి సహా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం మధునాల శ్రీనివాస్ మాట్లాడు తూ.. బోధనలో వారి అనుభవాలను పాలుపంచుకోవడం జరిగిందన్నారు. టి.వైశాలి ప్రధానోపాధ్యాయురాలిగా, డీఈఓగా శివ సాయి, ఎంఈఓ గా నవ్య శ్రీ, పిఈటీగా యశ్వంత్ ఉపాధ్యాయులుగా లాస్య, అశ్విత, ముజాహిద్ అలీ వ్యవహ రించారు. తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులను ప్రధా నం చేశమన్నారు. ఉపాధ్యాయులు రెహాల, కల్పన, వంట కార్మి కులు నరసమ్మ, రామమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

- పేద విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్య
- గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరి
- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సామాజిక న్యాయం సాధ్యపడుతుందని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పిడిచెడ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుల గణన చేపట్టి బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు నిలిచిన వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, ఏర్పాటు చేస్తున్నన్నారు. పక్కా భవన నిర్మాణాల కోసం రూ. 11 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన మేర నిధులు మంజూరీ చేస్తుండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించరన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ.5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహముల పున: ప్రతిష్ఠ మహోత్సవంలో వంగ




నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న అభయాంజనేయ స్వామి, నవగ్రహ శివ పంచాయతన, ధ్వజస్తంభ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహముల పున్హ ప్రతిష్ఠా మహోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యంత్ర ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతి, అపభృదం, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం,అన్నదానం మొదలగు కార్యక్రమాలతో మూడు రోజుల పాటు బ్రహ్మండం గా పున్హ ప్రతిష్ఠ మహోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు.ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు చల్లగా పాడి పంటలు తో ఉండాలని కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి గడువు పొడిగింపు

- ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేటరూరల్ మండలం ఇర్కోడ్‌లోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ ఇర్కోడ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో చేరుటకు మార్చి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచినట్లు ప్రిన్సిపల్ యం.రవిందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓసీ విద్యార్థులు రూ.200లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, పిహెచ్ సి కేటగిరీ విద్యార్థులకు రూ.125లు ఆన్లైన్ ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవలను. ఏప్రిల్ 20న మోడల్ స్కూల్ ఇర్కోడ్‌లో 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10:00 గం.ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 7,8,9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. పూర్తి వివరాలకు సంబంధత వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు.

గజ్వేల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

- ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్)లో ఈనెల 12న జాబ్ మేళాని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలియజేశారు. హైదరాబాద్‌కి చెందిన ముత్తూట్ ఫైనాన్స్‌లో ఖాళీగా ఉన్నాయని ఆమె అన్నారు. ఉద్యోగాలకి ఏదైనా ఇంటర్, డిగ్రీలో ఉత్తీర్ణులై, 35 ఏండ్లలోపు వయసు ఉన్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డులతో ఈ నెల 12 న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావలని సూచించారు. పూర్తి వివరాలకు కళా శాల టీఎస్కేసి మెంటర్ జబ్బర్ 9396421849, ముత్తూట్ ఫైనాన్స్‌కు చెందిన గంగాధర్‌ని 903769409 నెంబర్ లో సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల కూడిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిఅర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 54 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో సిద్దిపేట ప్రాజెక్టుల ప్రదర్శన


నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమిషనరేట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జిజ్ఞాస పోటీలలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. డాక్టర్ స్రవంతి మార్గదర్శనంలో రసాయన శాస్త్ర విభాగంలో, డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో వృక్ష శాస్త్రం విభాగంలో, ఉమారాణి మార్గదర్శనంలో తెలుగు విభాగంలో విద్యార్థులు ప్రదర్శించి కళాశాల విద్య కమిషనరేట్ సంయుక్త సంచాలకులు డాక్టర్ రాజేంద్ర సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మార్గదర్శకులను మరియు విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్యాము, డాక్టర్ శ్వేత, డాక్టర్ సువర్ణ దేవి, కిషోర్, హరిప్రసాద్ లు అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

నవతెలంగాణ-కొమురవెల్లి



మండలంలోని మర్రి ముచ్చాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం బీఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలలో మొదటి, ద్వితీయ జీపీఏలు సాధించిన విద్యార్థులకు రూ.11,116లు, రూ. 5116 లు బహుమతిగా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చదరపల్లి నర్సింగ్ రావు , బద్దిపడగ నర్సింహారెడ్డి, బొడుగం వంశీ ,పిన్నింటి రవీందర్ రెడ్డి, మంకెన సంజీవరెడ్డి ,తలారి కిషన్ ,చందు ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా పాలనలో పల్లెల అభివృద్ధి

-మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి




నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డీసీసీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బావానందపూర్ గ్రామంలో కాంగ్రెస్ మర్కుక్ మండల నాయకులతో కలసి రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు యాదవ్,క్రాంతి కుమార్ , నాయకులు మొర్సు శ్రీనివాస్, శంర్ గుప్తా, తదితరులున్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు మంద పాండు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి, మండల శాఖ నాయకులు గుర్రం అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీతా రామాంజనేయ వార్షిక బ్రహ్మోత్సవాలు

-కనుల పండుగగా రథోత్సవం


నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల సీతా రామాంజనేయ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా సీతారాములు కల్యాణ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. శ్రీరామ పట్టాభిషేకం, పుష్ప విమాన రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రథంపై సీతారాములను ఊరేగించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శబ్నవిశు హన్మంతరావు(హరిపంతులు) బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, సిలివేరు కిష్టాగౌడ్, ఆలయ పూజరి దేశాయి రాజశేఖర శర్మ తదితరులున్నారు.

ఎల్‌ఆర్ఎస్‌పై అవగాహన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆంఎస్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోల్కొండ నరసయ్య మాటాడుతూ.. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌పై విధి విధానాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వెంచర్ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ 2020 దరఖా స్తుల దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిపై 25శాతం రాయితీ ఈనెల 31 వరకు చెల్లించి రాయితీ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ, టీపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరెకటిక మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఈనెల 11న జరిగే రాష్ట్ర ఆరెకటిక మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం ఉపాధ్యక్షులు గజ బింకర్ మక్కాజి, జిల్లా ఉపాధ్యక్షులు గజ బింకర్ బాలరాజులు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోపాటు విశిష్ట అతిథులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చేకోలేకర్ లక్ష్మీ శ్రీనివాస్‌లు పాల్గొంటారని తెలిపారు. ఆరెకటికల న్యాయమైన డిమాండ్ల పరిష్కార సాధనకై ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఆరె కటికలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

నంగునూరులో అరుదైన స్థాపనాచార్య జైన శిల్పం

నవతెలంగాణ-నంగునూరు



కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ తన స్వంత గ్రామం నంగునూరులో స్థాపనాచార్య శిల్పాన్ని గుర్తించాడు. నంగునూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న శిలా స్తంభాన్ని పరిశీలించి, అది జైన శిల్పమని ప్రాథమికంగా గుర్తించాడు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జైన ధర్మంలో విగ్రహపూజ రావడానికి ముందు చిహ్నాల ఆరాధన ఉండేదన్నారు. జైన సాధువు, పుస్తకం, వ్యాసపీఠం, శిష్యులున్నట్టు చెక్కిన శిల్పాన్ని స్థాపనాచార్య అంటారన్నారు. పుస్తకగచ్ఛ, సరస్వతీ గచ్ఛగా గుర్తించబడ్డ ఇటువంటి శిల్పాలు ప్రాథమికంగా 'స్థాపనాచార్య'లేనని తెలిపారు. శిల్పంలో జైన గురువు, అతనికి రెండు పక్కల శ్రావకులు, కింద వ్యాసపీఠానికి రెండువైపుల అతని బోధన వింటున్న శిష్యులు కనిపిస్తున్నారన్నారు. స్థపతి, చరిత్రకారుడు డా.ఈమని శివనాగిరెడ్డి కూడా ఇదే విషయాన్ని నిర్ధారించారు. గతంలో లభించిన ఆధారాలను బట్టి గ్రామం పెద్ద జైన కేంద్రంగా ఉండేదని తెలిసింది. కానీ తాజాగా లభించిన ఈ శిల్పాన్ని బట్టి గ్రామం గొప్ప జైన విద్య కేంద్రంగా కూడా వెలుగొందిదని తెలుస్తుంది.

తపాస్ పల్లి రిజర్వాయర్ నీటితో.. చెరువులు నింపి పంటలను కాపాడాలి



- ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి
- కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం
- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహశీల్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-చేర్యాల

తపాస్ పల్లి రిజర్వాయర్ నీటితో చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలో ఉన్న చెరువులు, కుంటలను నింపి రైతుల పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువులను, కుంటలను నింపి, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ(ఎం)మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి గిర్దావర్ రాజేందర్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకట మావో మాట్లాడుతూ.. మండలంలో ఎండిపోయిన పంటలను సర్వే చేయించి పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందని విమర్శించారు. మండలంలోని చెరువులు, కుంటలు నింపితే పంటలు ఎండిపోయేవి కాదన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 నుండి 50 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి నెలకొందన్నారు. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, లేనియెడల రైతులను ఏకం చేసి తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి ఆ పార్టీ చేర్యాల మండలం కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ మాట్లాడారు. ఈ ధర్నాలో మండల కమిటి సభ్యులు గొర్రె శ్రీనివాస్, నాగపురి కనకయ్య,దర్శనం రమేష్, రేపాక కుమార్, మోకు ఇంద్రారెడ్డి, దొండకాయల సంపత్, ఎండీ కరీం, పట్టణ నాయకులు రాళ్ళబండి భాస్కర్, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, తదితరులు పాల్గొన్నారు.



గన్నీ బ్యాగుల లేమి.. కొనుగోలుకు ఆటంకం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



పొద్దు తిరుగుడు పంట చేతికి వచ్చి, 3 వేల బస్తాల విత్తనాలను అమ్ముకుందామని రైతు మార్కెట్ తీసుకొస్తే గన్ని బ్యాగులు లేక కొనుగోలు చేయడం లేదని రైతులు తమ ఆవేదనను రైతు సంఘం బృందానికి చెప్పుకొన్నారు. గత వారం, 15 రోజుల నుండి పొద్దు తిరుగుడు పంటను అమ్మడానికి మార్కెట్‌కు తెస్తే పట్టించుకునే నాథుడే కరువయ్యారని చెప్పారు. నాఫెడ్ సౌజన్యంతో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్యాక్స్ సిద్దిపేట వారు కొనుగోలు చేస్తారని బ్యానర్లు కట్టిన ఒక్క క్వింటాళ్ల నేటికీ కొనుగోలు చేయలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో పండిన పంటను రైతులు తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్యాక్స్ సిద్దిపేట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనీ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నక్కల యాదవ రెడ్డి, బద్దిపడగా కృష్ణారెడ్డి లు సందర్శించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ.. 20 వేల గన్నిబ్యాగులు అవసరం ఉంటే ఒక్క గన్ని బ్యాగు రాకపోవడం విడ్డూరం అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వెంకటయ్యను నిలదీయగా 2000 గన్ని బ్యాగుల రేపు వస్తాయని, రేపటి నుండి కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులకు మార్కెట్ నుండి చేయాల్సిన సహాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పట్టాల కనకయ్య, పరికపల్లి నర్సింహులు, గుండేళ్ళ ఎల్లయ్య, పుల్లూరు దేవేందర్, పొర్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలనే స్నేహితులుగా భావించాలి





నవతెలంగాణ-కొండపాక

చెడు అలవాట్లకు బానిస కాకుండా పుస్తకాలే మంచి స్నేహితులుగా భావించి చదువుపై దృష్టి పెట్టి తలెత్తుకునేలా జీవితంలో స్థిరపడాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. కొండపాక మోడల్ స్కూల్లో సోమవారం పలు అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకునే సమయంలో చదువుపైనే శ్రద్ధ ఉండాలని సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ఇబ్బంది పెడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. గజ్వేల్ షీటీమ్ బృందం భరోసా సెంటర్ సిబ్బంది సోనీ, హరిత, వినోద నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అభిలాష్ అన్నారు. సోమవారం మండలంలోని శనిగరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలకు వెళ్ళి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. మానవ అక్రమ రవాణా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. సెల్‌ఫోన్స్, టీవీ అవసరం మేరకు ఉపయోగించాలని, సైబర్ నేరాలకు గురికావద్దని, తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు, షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బాగుపడాలంటే కోవర్ట్ సిస్టం పోవాలి

- పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన కఠిన చర్యలు
- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-సిద్దిపేట

పార్టీలో కోవర్టులు ఉన్నారని, పార్టీ బాగుపడాలంటే కోవర్ట్ సిస్టం పోవాలని, వారు మారకపోతే పార్టీ నుంచి బహిష్కరిస్తామని, పార్టీలో ఎన్ని సంవత్సరాల నుంచి పనిచేసిన అవసరం లేదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాట్సప్ గ్రూపులలో పార్టీకి నష్టం జరిగేటట్టు పోస్టులు పెడుతున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కష్టపడి పనిచేయాలని, మీ అందరికీ అండగా నేనుంటానని అన్నారు. స్థానిక సంస్థల అనంతరం నామినేటెడ్ పదవులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని బదనం చేయడానికి ప్రతిపక్షం వారు ప్రచారం చేస్తున్నారని, మనమందరం పార్టీకి అండగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఓట్ల రాజకీయం చేసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసిందన్నారు. ఒక సంవత్సరంలో రూ.30 వేల కోట్లు వారు గతంలో చేసి ఉంటే నేను రాజకీయాలకే దూరంగా ఉంటానని సవాల్ విసిరారు. ఎట్ల దోచుకోవాలో, ఎట్ల దాచుకోవాలో, ఎట్ల పబ్లిసిటీ కావాలో వారికి తెలిసినంత తమకు తెలవదు అన్నారు. కొండగట్టు ప్రమాదం జరుగుతే కేసీఆర్ అక్కడికి వెళ్లి మాట్లాడారా అని, ఉత్తం కుమార్ రెడ్డి పై మాట్లాడటం సరికాదన్నారు. కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఐకమత్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గం ఇంచార్జ హరికృష్ణ, ప్రతినిధులు గూడూరి శ్రీనివాస్, తాడూరి శ్రీనివాస్, నర్సారెడ్డి, అత్తు, రియాజ్, సా కీ ఆనంద్, ఎల్లం యాదవ్, మంద పాండు, కలిముద్దీన్, వహీద్ ఖాన్, లక్ష్మి, వనజ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లిలో ఎమ్మార్పీఎస్ డప్పుల ప్రదర్శన

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బురుపెట భూంపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పులతో భారీగా తరలివచ్చి సోమవారం అక్బుర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు కాకి కొండల్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి బొట్ల కృపవరం,జీడిపల్లి రాజశేఖర్,కార్యదర్శి గడ్డం యాదగిరి,పార ప్రవీణ్, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, షేమిమ్ అక్తర్ కమిషన్ నివేదికలో ఎస్సీ వర్గీకరణ విషయం లో కొన్ని అవకతవకలు జరిగాయని,అవి సరియైన మార్గంలో సవరణలు చేసి మాదిగల జనాభా ప్రాతిపదికన ప్రకారం తొమ్మిది శాతం కాకుండా 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. మాదిగ ఎమ్మెల్యేలకు క్యాబినెట్లో రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అదుపు తప్పి స్కూల్ బస్సు బోల్తా

- చిన్నచిన్న గాయాలతో బయటపడ్డ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

స్కూల్ బస్సు బోల్తా పడిన సంఘటన చిన్న కోడూర్ మండల పరిధిలోని కొండెంగలకుంట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేటకు చెందిన రావుస్ టెక్నో స్కూల్ బస్సు సిద్దిపేట నుంచి స్కూల్ పిల్లలను గ్రామాల వారిగా విద్యార్థులను దింపుకొంటూ పోతుందనీ, సలంద్రి గ్రామము దాటుకొని కొండెంగలకుంట గ్రామ శివారులోకి బస్సు రాగానే అదుపుతప్పి రోడ్డు కింద పడిపోయిందన్నారు. అప్పటికీ ఆ బస్సులో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారన్నారు. వారికి గాయాలయ్యాయనీ, చికిత్స నిమిత్తం సిద్దిపేటకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్‌ను ఎలా జరిగిందని ప్రశ్నించగా మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నాడో తెలియ లేదనీ స్థానికులు తెలిపారు. అక్కడి నుంచి డ్రైవర్ పారిపోయినట్లు స్థానికులు తెలిపారు.

సావిత్రి బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం





నవతెలంగాణ-సిద్దిపేట

సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే సామాజిక సంస్కర్త, ఉపాధ్యాయురాలు, మహిళా హక్కుల కార్యకర్త అని అన్నారు. ఆమె భారతదేశంలో మొట్టమొదటి మహిళా టీచర్ అని, మహిళల విద్య సాధికారత కోసం పోరాడారనీ అన్నారు. ఆమె బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని అన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి వెళ్ళే సమయంలో ఆమె పైన అగ్ర కులాల వారు టమాటలతో ,కోడిగుడ్ల తోని దాడి చేసినా, ఆమె ఏ మాత్రం కూడా భయపడకుండా ముందుకు సాగి నేటి ప్రపంచానికి ఆదర్శ మహిళగా నిలిచిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి భరత్ కుమార్, జిల్లా నాయకులు అఖిల్, విష్ణు, తేజ, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

సావిత్రి బాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం, సమాజానికి ఆదర్శమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, ఉపాధ్యాయురాలు, మహిళా హక్కుల కార్యకర్త అని ఆమె భారతదేశంలో మొట్టమొదటి మహిళా టీచర్, మహిళల విద్య, సాధికారత కోసం పోరాడారని తెలిపారు. బాల్య వివాహాలు, సతి సహితం సామాజిక అన్యాయాలను ఎదిరించిందని అన్నారు.విద్యా హక్కుల కోసం పోరాడిన గొప్ప మహిళా పూలే అని గుర్తుచేసుకున్నారు. ఎప్పుడూ కూడా వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతూ ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొంగరి వెంకట మావో, బండకింది అరుణ్, దర్శనం రమేష్,ముస్త్యాల ప్రభాకర్, నాగపురి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సవాళ్లను ఎదుర్కొని పేదలకు విద్యనందించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే డీబీఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. సోమవారం మహాత్మ సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని గజ్వేల్ మండల్ కొల్గూర్‌లో డీబీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే ఆమె భర్త జ్యోరావు పూలే సహకారంతో ఎన్నో పాఠశాలలు నెలకొల్పి, మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. సమాజంలోని మహిళలందరు సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తిసుకొని విద్యలోరాణించి, ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాలలో రాణించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉషగారి చంద్రం, బాలేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



డాగ్ స్క్వాట్‌తో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నాచారం దేవస్థానం వద్ద ఉన్నటువంటి టీ స్టాల్స్, హెూటల్స్, పాన్ షాప్స్, రోడ్డు వెంబడి ఉన్నటువంటి చిరు వ్యాపారులు దుకాణాల్లో పోలీసులు డాగ్ స్క్వాట్‌తో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిషేధిత మత్తు పదార్థాలు ఎవరైనా విక్రయించినట్లైతే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏ ఎస్సై పోచాగౌడ్, ట్రైనీ ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



దేవాలయానికి లక్ష విరాళం అందించిన రఘువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలో పురాతన వెంకటేశ్వరస్వామి గుడలో కళ్యాణ మహోత్సవంలో భాగం గా వెంకటేశ్వం స్వామినీ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి దర్శించు కున్నారు. వెంకటేశ్వరస్వామి గుడికి రూ.లక్ష విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, సందీప్ రెడ్డి, సామల సంతోష్, ప్రదీప్ రెడ్డి, సత్యనారాయణ, ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.